సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 19, ఆగస్టు 2024 పేజీలు - 8



## స్వర్ణగిరిలో అమ్మవారికి తిరుమంజనం కార్యక్రమము

భువనగిరి మేజర్‌న్యూస్‌ఃఆదివారం ఉదయం 9 గంటలకు స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ పద్మావతి అమ్మ వారికి శ్రావణమాస సందర్భంగా పంచకలశ స్నపన తిరుమంజనం ఘనంగా నిర్వహించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని కొనసాగించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

నల్గొండ జిల్లా బ్యూరో



సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అతి సామాన్య కుటుంబంలో పుట్టి కులవృత్తిని చేసుకుంటూ ఆనాడు కొంతమంది బడుగు, బలహీన వర్గాలపై చేసే అరాచకాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలబడిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. తన శక్తి యుక్తులతో వీర సైనికుడిలా మారి ఒక శక్తిగా ఎదిగి అన్యాయాలు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేసిన ఘనత సర్వాయి పాపన్నది అని అన్నారు. తన సైన్యంతో చక్రవర్తులు, రాజులు, సైన్యాల కుటుంబంలో పుట్టలేదని, మాములు కుటుంబంలో పుట్టి సామ్రాజ్యాన్ని స్థాపించి రాజై కీర్తి ప్రతిష్టలు పొందారని, అంతేకాక విదేశీ దండయాత్రలు సైతం ఎదుర్కొని నిలబడి తన సామ్రాజ్యాన్ని పట్టిష్టం చేశాడని అన్నారు. అలాంటి సాహస వీరుడిని ఆదర్శంగా తీసుకుని ముదుకెళ్లాలని అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, గౌడం సంఘం, బిసి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలపై ఫిర్యాదులకై కలెక్టరేట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

నల్గొండ జిల్లా బ్యూరో



నల్గొండ జిల్లా ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ఫిర్యాదుల నమోదుకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర తెలిపారు. ఈ కాల్ సెంటర్ ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిరంతరాయంగా ఫిర్యాదులు స్వీకరిస్తుందని, ఇందుకుగాను కాల్‌సెంటర్ ఫోన్ నెం.180042 51442కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. కాల్ సెంటర్ అధికారులు, సిబ్బంది ఫిర్యాదులను నమోదు చేసుకొని సంబంధిత ఆసుపత్రి పరిపాలనాధికారులకు తెలియజేస్తారని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల సేవలు, ప్రసూతి సేవలు, సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, విషజ్వరాలు, ఇతర అనారోగ్య విషయాలకు సంబంధించిన సేవలు ఎవరికైనా అందన ట్లైతే కాల్ సెంటర్‌లోని పై నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండలోని ఏరియా ఆసుపత్రులలో 24 గంటల ప్రసూతి సేవల సౌకర్యాలను ప్రారంభించడం జరిగిందని, ఇందుకుగాను అవసరమైన డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, ఆయాలు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎటువంటి ఖర్చు లేకుండా ప్రసవ సేవలను పొందాలని కోరారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం కోసం సిజేరియన్లకు వెళ్లకుండా సాధారణ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా తల్లి బిడ్డలకు ప్రసవానంతర ఆరోగ్యం కలుగుతుందనే విషయాన్ని గమనించాలని కోరారు. అలాగే డెంగ్యూకు సంబంధించి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వైద్యం పొందుతున్న రోగులు, సైతం ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే కాల్‌సెంటర్‌లో నమోదు చే సుకోవచ్చని తెలిపారు.

## వ్యవసాయం పరిశ్రమ

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత రెండు రోజులుగా నల్గొండ జిల్లా ఎన్.జి. కళాశాల మైదానంలో రైతుబడి ఆగ్రిషో పేరిట రాజేందర్ రెడ్డి నిర్వహిస్తున్న రైతు చైతన్య ఆధునిక వ్యవసాయ పద్ధతుల అధ్యయన సదస్సులో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేడు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వేల సంవత్సరాల క్రింద భారతదేశ మూలవృత్తి వ్యవసాయంగా కొనసాగిందని, రక రకాల వ్యాపారాలు వ్యవసాయాన్ని ఆవహించి నిర్లక్ష్యం చేయబడ్డదని ఈ ప్రక్రియ భవిష్యత్తు తరాలకు ప్రమాద ఘంటికలు సూచిస్తుందని అందరం అప్రమత్తం కావలసిన అత్యవసర పరిస్థితి ఏర్పడ్డదని అన్నారు.రైతులు ఖాదే క్రింద పడేసిననాడు అందరి భవిష్యత్తు అంధకారమే అందరికీ అన్నం కరువు అవుతుందని అన్నారు. స్వానుభవం పొందిన రైతే నిజమైన శాస్త్రవేత్త అని ఆయన రైతులను కొనియాడారు. నేటి ప్రభుత్వాలు వాటి మనుగడ కోసం రైతులను తమ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయి తప్ప భవిష్యత్తు తరాల గూర్చి ఆలోచించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని ఆధునిక కాలంతో పోటీపడి రోజువారీగా ఎంతమంది కూలీలు అవసరం మరియు ట్రాక్టర్, వరికోత,వంటి సౌకర్యాలు ఆన్ లైన్ లో బుక్ చేసుకున్న నాడు రైతులకు పెట్టుబడి తగ్గుతుందని ఆదిశగా రైతులను చైతన్యం చేయాలని విశ్వవిద్యాలయాలకు పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయాలు రైతులకు ఒక గ్రూపుకు,వ్యక్తులకు,సంఘాలకు, సోసైటీలకు వాడే మిటినరీని అందుబాటులో ఉంచగలుగుతే వారి పెట్టుబడులు తాగి ఆదాయం పెరిగి వ్యవసాయం అభివృద్ధి దిశగా సాగుతుందని అన్నారు. రైతు భూమిని తల్లిగా పంటను బిడ్డగా పంటపండే వరకు ఒక తప్పసుగా రైతు ఆచరిస్తాడని అందుకే రైతే రాజు అన్నా నినాదం నిజమైంది అని అన్నారు. కె.సి.ఆర్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు భీమా, ఋణ మాఫీ సకాలంలో ఇచ్చి రైతును అగ్రభాగాన నిలిపిందని నేటి ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రైతును గోసపెడుతుందని ఋణ మాఫీ అందరికీ అని అసంపూర్తి చేసి రైతులను రోడ్డు పాలుజేసిందని అన్నారు. నిర్వాహకులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడో గౌరవ నిరంజన్ రెడ్డి ఇచ్చిన వ్యవసాయ సలహాలు సూచనలు నన్ను ఈ బృహత్ కార్యక్రమానికి పురికొల్పింది అని అందుక నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు. వేలాది రైతుల సమక్షంలో గౌరవ నిరంజన్ రెడ్డిని చాడ కిషన్ రెడ్డినీ రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

సూర్య విలేకరులు కావలెను
సూర్యాపేట జిల్లాలోని కోదాడ నియోజకవర్గంలోని కోదాడ రూరల్, అనంతగిరి, చిలుకూరు విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
సంప్రదించవలసిన నెంబరు
దోసపాటి సత్యనారాయణ
ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# సీఎం సహాయనిధి చెక్ పంపిణీ



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని వల్లాల గ్రామానికి చెందిన మాధగోని నాగయ్యకు సీఎం సహాయనిధి నుంచి 60,000 రూపాయలు మంజూర య్యాయి. సంబంధిత చెక్కును వల్లాల మాజీ సర్పంచ్ షేక్ ఇంతియాజ్ అహ్మద్ ఆది వారం బాధితుడికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆరోగ్యరీత్యా ఆదుకుటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్, గుండ్లపల్లి శంకర్, నాగరాజు, ఆంజనేయులు, కట్టగూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : మండలంలోని గురజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 1995-96 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. దాదాపు 30 ఏళ్ల తరువాత వారు ఒకే వేదిక మీద కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటి స్మృతులను, జ్ఞప్తికి తెచ్చుకోని ఆనందం వ్యకతం చేసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన ప్రధానోపాధ్యాయుడు చిక్కు చంద్రమౌళి, ఉపాధ్యాయులు శాంబయ్య, మెంచు వెంకన్న, కోమటిరెడ్డి రాంరెడ్డి, రామ్మూర్తి, మారోజు వెంకన్నలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేశం, శివాజా, ఓంకారం, నాగరాజు, శ్రీనివాస్, వెంకన్న, సత్తయ్య, జ్యోతి బాస్, నర్సయ్య, గీత, సువర్ణ, జ్ఞానేశ్వరి, మమత, సునీత, జ్యోతి, హరికృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణంలో ఘనంగా బోనాల పండుగ

## బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్న మహిళలు

కోదాడ, మేజర్‌న్యూస్ : సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను  కోదాడ పట్టణ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లి ముత్యాలమ్మ తల్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి చెరువులు నిండి  పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అమ్మవారిని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పీసీసీ డెలిగేట్ సభ్యులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, స్థానిక కౌన్సిలర్ షాబుద్దీన్, పుర ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# నూతన వధువరులను ఆశీర్వాదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



మోత్కూర్ మేజర్‌న్యూస్:అడ్డగూడూరు మండలంనకు చెందిన బీఆర్ఎస్‌వీ నాయకులు లింగాల మధు గౌడ్-సుస్మిత వివాహ వేడుక మోత్కూర్ మండల కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్‌కు తుంగతుర్తి నియోజక వర్గ మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే డా॥గాదరి కిషోర్ కుమార్ పాల్గోన్ని నూతన వధు వరులను ఆశీర్వదించారు.వీరితో పాటు పలువురు నాయకులు పాల్గోన్నారు.

# సేవాదళ్‌లో నియామకాలు



భువనగిరి మేజర్‌న్యూస్:సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు యాదాద్రిభువనగిరి జిల్లాలో కాలిగా ఉన్న సేవాదళ్ పోస్టులను నింపడం జరిగినది. నియామకపు పత్రాలను భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ఆదివారం ఇచ్చారు.జిల్లా మహిళ సేవాదల్ అధ్యక్షురాలుగా సప్పిడి శిరీష,పట్టణ అధ్యక్షులుగా ఠాకూర్ ప్రకాశ్,జిల్లా కార్యదర్శిగా మంచోజు ఉమారాణి,పట్టణ కార్యదర్శిగా ఉమేష్‌లకు ఉత్తర్వుల కాపిలను అందజేసారు.ఈ సందర్బంగా తమకు సహకరించిన ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,సీనియర్ కాంగ్రేస్ నాయకులు ప్రమోద్ కుమార్,మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,కాంగ్రేస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్,రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు,జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ మాజీ భువనగిరి పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,కౌన్సిలర్ ఈరపాక నరసింహ, బానోత్ వెంకట్‌లకు కృతజ్ఞతలు తెల్పారు.

# రావిట్ గాయత్రి దశదినలో పాల్గొన్న దైవ రవీందర్

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కోశాధికారి, గ్రామ పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షులు రావిటిరమేష్ సతీమణి రావిటి గాయత్రి దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైవ రవీందర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు అండగా ఉంటానని రమేష్ ఇద్దరి కుమారులక కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటారని, దైద రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్లంకి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు తాటిపాముల జంగయ్య గౌడ్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి రుద్ర వెంకటేష్, మిర్యాల వెంకటేశం, ఐటిపాముల శివ, సిహెచ్ యాదగిరి, గణేష్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా కొండగడుపుల ప్రశాంత్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా మరో సారి సత్తా చాటిన కొండగడుపుల ప్రశాంత్ గత కొన్ని సంవత్సరాలుగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో అనేక సేవాలాందిస్తున్న అంబేద్కర్ యువజనసంఘం ఎన్నికలలో మరోసారి కొండగడుపుల ప్రశాంత్ తన ప్రత్యర్థి పోలేపాక రాజేష్ పై యాభై నాలుగు పోల్ అవగా ఇరవై ఏడు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులు మల్లెపాక సైదులు, ప్రధాన కార్యదర్శి బంగారి మనోజ్, కోశాధికారి ఇమ్మడి శ్రీకాంత్, గేమ్స్ సెక్రెటరీ బొంకూరి మనోజ్, కల్చరల్ సెక్రటరీ మరికంటి అశోక్, కత్తుల నరేందర్, మల్లెపాక రాంబాబు నియమితులు అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కోట మైసమ్మ నాల్గవ వార్షికోత్సవాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి చతుర్ద వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వేద పండితులచే అమ్మవారికి పంచామృత అభిషేకాలు, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మందుమూల శైలజ వసంత్ కుమార్, పురోహితులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# మోడల్ స్కూల్స్ టీచర్స్ వెంటనే బదిలీలు చేపట్టాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మోడల్ స్కూల్ టీచర్లకు బదిలీలు, 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఈనెల 21 న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిరాహారదీక్షను ఉద్దేశించి, నల్లగొండ లోని టిఎస్‌యుటిఎఫ్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం, టిఎస్ఎంఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపాటి క్రాంతికుమార్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి శేఖర్ రెడ్డి, టిఎస్ఎంఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకులు, టిఎస్‌యుటిఎఫ్ జిల్లాకోశాధికారి వెంకట్రావ్ పటాలే, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు దయాళ్ ప్రకాశ్, యాదగిరి, యుఎస్‌పిసి సభ్యులు పగిళ్ళ సైదులు, నర్సిరెడ్డి,రవి, తదితరులు పాల్గొన్నారు. యుఎస్‌పిసి భాగస్వామ్య సంఘాల సహకారంతో 21వ తేదిన జరిగే నిరాహర దీక్షనువిజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాలు





చండూర్, మేజర్‌న్యూస్ ః మున్సిపల్ కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోజ ఆంజనేయులు, పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శి, సీనియర్ నాయకులు చిలుకూరి అశోక్, మాజీ ఎంపిటిసి రవిరాల శ్రీను, పార్టీ కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, పేర్ల గణేష్, బూత్ అధ్యక్షులు గోళ్లూరి వెంకన్న, పున్నా మహేష్, సరికొండ రమేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ ః** దేవరకొండ మండలం తాటికోల్ గ్రామపంచాయతీ పరిధిలో





ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్, సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న తొలి స్వతంత్ర్య సమరయోధుడు, తొలి బహుజన చక్రవర్తి, దేశంలో మొట్టమొదటిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఐక్యం చేసి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేసిన మహానీ యులు. దేశంలో పెత్తందారులు, మొఘల్ చక్రవర్తుల అరాచకాలను ఎదిరించి ఎంతోమంది ప్రజలకు న్యాయం చేసినటువంటి వీరుడు ఈయన స్ఫూర్తితో బహుజనులు ఏకమై రాజ్యాధికారి దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, గౌడ సంఘం మండల నాయకలుఉ చల్లమల్ల విజయ్ గౌడ్, జూలూరు రేణు గౌడ్, ఎరుకల బాలరాజు గౌడ్, పల్సర్ వీరయ్య గౌడ్, పబ్బు సైదులు గౌడ్, హనుమంతు సైదులు గౌడ్, పల్సా లాలయ్య గౌడ్, బాలగోని అంజయ్య గౌడ్, జూలూరు ఎల్లయ్య గౌడ్, మారుపాకల లక్ష్మయ్య గౌడ్, బాలగోని గణేష్ గౌడ్, జూలూరు ధనరాజ్ గౌడ్, బిసి మండల అధ్యక్షులు కడ్తాలా బాలస్వామి, రాఘవాచారి పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతిని మండల పరిధిలోని తంగేళ్లగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో దేశగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ కల్లు గీత కార్మిక కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సర్దార్ సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతూ సర్వాయి పాపన్న 18 ఆగస్టు 16 50 సంవత్సరంలో జనగామ జిల్లా కిలాసాపూర్ జన్మించారు. పాపన్న అప్పటి మొగల్ పాలనలో అవహేళనలు దౌర్జన్యాలు సైనికులు చేసేవారు దానికి వ్యతిరేకంగా పాపన్న తన స్నేహితులతో కలిసి సైన్యాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక దొరలు జమీందారులు మొగల్ సైనికులపై పాపన్న సైన్యం దాడి చేశారు అదేవిధంగా పాపన్నకిలాసపూర్ నుంచి భువనగిరి కోట జయించి గోల్కొండ కోటను పరిపాలించడం జరిగింది. పాపన్న చరిత్రలో నిలిచాడు అని అన్నారు అదేవిధంగా సర్వాయి పాపన్న పేరును జనగామ జిల్లాకు పెట్టాలని ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని పెట్టాలని అన్నారు. గీత కార్మికుల కోసం ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందరికీ ఇచ్చి ప్రమాదాల నుంచి కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేశగాని నరసయ్య (పెద్ద గౌడు) అబ్బగాని బిక్షం (సార గౌడ్) మామిడి శ్రీనివాస్ మామిడి కోటేశ్వరావు కానుగు శేఖర్ గుణగంటి ఎల్లయ్య పందుల వెంకటేశ్వర్లు కాకునూరి దస్తగిరి కాకునూరి బిక్షం కాకునూరి కాసిం గునుగంటి లక్ష్మణ్, కాకునూరి మణికంఠ, పందుల తిరుపతయ్య గుణగంటి లక్ష్మీనారాయణ అబ్బగాని వెంకటేశ్వర్లు, నాగరాజు, యశ్వంత్ పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం



యాదిగిరిగుట్ట పట్టణంలో, ఆలేరు పట్టణంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బహుజన చక్రవర్తి దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట ఆలేరు పట్టణంలో నివాళులర్పించడం జరిగిందన్నారు. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, ఖిలా షాపూర్ గ్రామంలో ఆగస్టు 18,1650 సంవత్సరంలో సగోని ధర్మన్న, సర్వమ్మలకు జన్మించాడన్నారు. పాపన్న ఏలాంటి వారసత్వ నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా వెలుగొందాడు, మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచాడని, పూలే కంటే ముందే సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికై,బహుజన సామ్రాజ్య స్థాపనకు కృషి చేశాడు. బహుజనులు ఏకమై పోరాడితే రాజాధికారం వస్తుందని నిరూపించిన గొప్ప సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.17వ శతాబ్దంలోనే సొంత సైన్యంతో దాడి చేసి దక్కన్ పీఠభూమిలో తొలి బహుజన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసిన గొప్ప వీరుడని కొనియడారూ. కార్యక్రమంలో యాదగిరిగుట్ట, ఆలేరు పట్టణాల మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ నాయకులు కార్యకర్తలు గౌడ కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** సర్థార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోనీ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ మాట్లాడుతూ గోల్కొండ కోటను ఏలిన మొట్టమొదటి బహుజన చక్రవర్తి అన్నారు. ఔరంగజేబుకు తెలంగాణ దెబ్బ రుచి చూపించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అని ఆయన సేవలను కొనియాడారు. బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏర్పుల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, మాజీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి మాజీద్, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి స్వామి, దళిత మోర్చా మండల ఉపాధ్యక్షులు పెరమండ్ల రాము, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి శంకర్, బొమ్మగోని అనిల్, మహష్, పోలే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



**రామన్నపేట :** రాచరికపు ఆదిపత్యాన్ని సహించలేక కల్లు గీసే కత్తిని పక్కకు పెట్టి



ఖడ్గం చేతబట్టి మొగలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటనీ జయించిన బహుజన యుద్ధవీరీడు సర్దార్ సర్వాయి పాపన్న అని, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, జిల్లా నాయకులు పులిబిక్షం, సర్దార్ సర్వాయి పాపన్న సేన జాతీయ అధ్యక్షులు పరిటాల రవి అన్నారు. ఆదివారం మండల పట్టణ కేంద్రంలో సర్వాయి పాపన్న374 జయంతి సందర్భంగా, నాయకులు సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని ఈ సందర్భంగా యాది చేసుకున్నామని గౌడుల ఆరాధ్యుడు కాటమయ్య స్ఫూర్తితో వన సంరక్షణ చేపట్టాలని, పాపన్న స్ఫూర్తితో రాజకీయాలలో రాణించాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి సర్కార్ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం నెలకొల్పాలని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కూనూరు మల్లేశం, ఎర్ర రవీందర్, స్థానిక న్యాయవాది కూనూరు శ్రీనివాస్, మునుకుంట్ల లేనిన్, బైరు రామకృష్ణ, బాలగోని నరసింహ, గంగపురం యాదయ్య, సుర్వీ హరిబాబు, ఎర్ర కాటమయ్య, ఆకిటి శ్రీనివాస్, శంకరయ్య, దశరథ, మల్లేశం, కోనూరు అంజన్ కుమార్ పాల్గొన్నారు.

**కోదాడ :** సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఆదివారంగౌడ సంఘం ఆధ్వర్యంలో




ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కోదాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఆయన చిత్రపటానికి గౌడ కులస్తులు, పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిరంతరం రాజరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను జయించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన మహా వీరుడని కొనియాడారు. అణగారిన వర్గాలన్నింటిని కూడగట్టి మహా సైన్యాన్ని ఏర్పాటుచేసి రాచరిక వ్యవస్థ రద్దుకోసం కృషిచేసిన యోధుడని అన్నారు.వారి ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ కారంగుల అంజన్ గౌడ్, డిసిసిబి జిల్లా డైరెక్టర్ కొండా సైదయ్య గౌడ్, న్యాయవాది ఉయ్యాల నరసయ్య గౌడ్, నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు మరికంటి లక్ష్మణ్ గౌడ్, వేదశ్రీ వెంకటేశ్వర్లు గౌడ్, పోలంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, మైత్రి మండవ మధు, ఉద్యోగ సంఘం నాయకులు కొండా వెంకటేశ్వర్లు గౌడ్, కోసూరు బద్రి గౌడ్, వీరంకి నాగేంద్రబాబు గౌడ్, గాలి శ్రీనివాస్ గౌడ్, కారింగుల అరవింద్ గౌడ్, సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ ః** మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవాలను పట్టణ అధ్యక్షులు గుండు శ్రీరామగౌడ్, వివిధ రాజకీయ ప్రముఖులు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఉత్సవాలను జరిపించారు. వివిధ రాజకీయ ప్రముఖులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో యుద్ధాలు చేసి ప్రజలకు నీతివంతమైన పాలన అందించారు. పరిపాలన దీక్షిత్‌గా ప్రజా బంధువుగా గెరిల్లా యుద్ధాలు, మొగలాయిలతో యుద్ధాలు చేసి 1656-1709 సంవత్సరంలో బహుజన చక్రవర్తిగా వెలుగు వెలిగాడు. అలాగే ప్రజలకు నీతివంతమైన పాలన అందిస్తూ ప్రజా బంధువు అనిపించుకున్నాడు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల మున్సిపల్ చైర్మన్ భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పగిడి రామలింగ యాదవ్, పెద్ద శీను గౌడ్, మహేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఉదయ్ భాస్కర్ గౌడ్, బాసాని గిరి, జెర్రిపోతుల రాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులందరికీ రుణమాఫీ చేయాలి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రైతులందరికీ రుణమాఫీ చేయాలి భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా పథకం వర్తింపజేయాలని పెన్‌పహాడ్ మండల కేంద్రంలో పత్రిక ప్రకటనలో సిపిఐ జిల్లా నాయకులు ధనుంజయ నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీ రైతులందరికీ రేషన్ కార్డు లేకున్నా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాల్సిందేనని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన ధరణి సమస్య అనేది భూ సమస్యలకు నిలయంగా మారిందన్నారు. భూ రికార్డులు రెవెన్యూ తప్పిదాల వలన ఆధార్ కార్డు రేషన్ కార్డు, గత ప్రభుత్వం ఇవ్వలేక రేషన్ కార్డు కానీ ఆధార్ కార్డు లింకు చేసుకోకపోవడం జరిగిందని అన్నారు. అందుకు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, అదేవిధంగా వెంటనే రుణాలు కూడా ఇప్పించే విధంగా ఆదేశాలను జారీ చేయాలనీ, బ్యాంకు అధికారులు రుణమాఫీ విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. బ్యాంకు అధికారులు పూర్తిగా రైతులకు సహకరించే విధంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి స్పందించి రైతులందరికీ మొదటి విడత నుంచి మూడో విడత వరకు ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు లేకున్నా. పరిస్థితుల కారణంగా రెన్యువల్ చేసుకోలేక పోయిన రైతులందరికీ రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని, అట్లాగే రైతులకు రైతు భరోసా కూడా సెప్టెంబర్ నెల లో నే ఇచ్చే విధంగా చూడాలని, అధే విధంగా భూమిలేని రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను కూడా వర్తింపచేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్నికి సిపిఐ నేత ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. పొద్దున సావిత్రి రైతులకు గిట్టుబాటు ధర కూడా కల్పించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు.

# పద్మశాలి సంఘం రాష్ట్ర ఎన్నికలలో పాల్గొన్న మారం శ్రీనివాస్





మిర్యాలగూడ టౌన్ మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో ఆదివారం నాడు ఉదయం మారం శ్రీనివాస్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో తన హక్కును వినియోగించడం ద్వారా ఆయన ప్రజాస్వామ్య విలువలపై ఉన్న విశ్వాసాన్ని వెల్లడించారు. మారం శ్రీనివాస్ ఈ ఎన్నికల ద్వారా పద్మశాలులకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఆయన చెప్పినదాని ప్రకారం ఈ ఎన్నికలు పద్మశాలులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు సాగేందుకు కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమాజంలో మరింత గుర్తింపు, స్థానం పెంపొందించుకోవడానికి ఈ ఎన్నికలు సహాయపడతాయి. నూతన నాయకత్వం వారి హక్కుల కోసం పోరాడి ప్రభుత్వ నిధులు, పథకాలను సాధించడానికి కృషి చేస్తాయన్నారు. భవిష్యత్తు తరాలకు మద్దతు, యువతకు స్పూర్తి కలిగించేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉంటాయని, వారికి సరైన మార్గదర్శకం అందించే నాయకత్వం ఏర్పడుతుందని శ్రీనివాస్ అన్నారు.

# ఉత్తమ పోలీసులకు ఘన సన్మానం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మండలానికి చెందిన కాట్రగడ్డ శ్రీనివాస్ జాతీయ స్థాయిలో ఇండియన్ పోలీస్ మెడల్ సాధించి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకోగా మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన పోలీస్ డిపార్మెంట్ ఎస్‌బిలో సేవలందిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతల మీదుగా ఉత్తమ సేవా పురస్కారమందుకొన్న గంట సత్యనారాయణలకు నేరేడుచర్ల కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్లలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా పథకాలు పొందాలని ఆకాంక్షించారు. సుంకర క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రావులపల్లి ప్రసాద్, కౌన్సిలర్లు, కుంకు సులోచన శ్రీనివాస్, వేమూరి కృష్ణవేణి నారాయణ, న్యాయవాది సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ సుబ్బారావు, అన్న, కుంకు తిరుపతయ్య, చిన్నయ్య, నారాయణ, పాతూరు శ్రీనివాస్, శేఖర్, రోశయ్య, మాధవరావు, వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, శ్రీను, కిరణ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనలో బోనాల ఉత్సవాలలో భువనగిరి మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శృతి నగర్‌లో నాగారం అంజయ్య ఇంటిలో జరిగిన ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్ని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్,మాజీ మున్సిపాల్ చైర్మన్ ఎనబోయిన అంజనేయులు,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆబోతుల కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ ప్రదాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు,కడారి వినోద్,దిడ్డికాడి భగత్,నగేష్,పెంట నితీష్,శివకుమార్ సుభాష్ పాల్గొన్నారు.

# గుల్లన చంద్రమ్మ దశదన కర్మకు హజరైన ప్రముఖులు



రాజాపేట మేజర్‌న్యూస్ః బీజేపీ సీనియర్ నాయకులు గుల్లన తిరుమలేష్ మాతృమూర్తి ఇటీవల మరణించగా, ఆదివారం ఘనంగా దశదిన కర్మను ఘనంగా నిర్వహించారు. ఈ దశదిన కర్మలో ప్రము ఖులు భువనగిరి మున్సిపాలిటికి చెందిన కౌన్సిలర్లు కడారి వినోద్,గంటేపాక జంగయ్య, కుశంగల రాజు, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ సుంకే లక్ష్మి కనకయ్య,కాల్వపల్లి మాజీ సర్పంచ్ గుంటి శ్రీనివాస్‌తో పాటు మీస మల్లయ్య,కాకల్ల రామచెంద్రయ్య,చెట్కూరి అంజనేయులు, గుల్లన ఐలయ్య తదితరులు పాల్గొని ఆమేకు ఘనంగా నివాళ్లులు అర్పించారు.

# పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు



భువనగిరి మేజర్‌న్యూస్ః బడుగు బలహీన వర్గాలకు చెందిన సామాన్య ఫౌరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని డా॥ర్యాకల శ్రీనివాస్ అన్నారు మండల పరిదిలోని తాజ్పూర్ గ్రామములో పాపన్న విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. అనంతరం మాటలాడుతు అణగారిన వర్గాలను చేరదీసి గెరిల్లా యుద్ద తంత్రాలతో అనేక రోటలను స్వాదీనం చేసుకున్న గొప్ప నాయకుడు అని కొనియాడినారు. ఈ కార్యక్రమములో పార్టీలకు అతీతంగా గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



అశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మోత్కూర్‌లో పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాపన్న గౌడ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళ్లెలు అర్పించారు. ఈ కార్యక్రమములో మున్సిపాల్ కో- అప్షన్ సభ్యులు గనగాని నరసింహ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి,నాయకులు రాజయ్య,శ్రీనివాస్,భాస్కర్ పాల్గొన్నారు.

# బాల్య వివాహన్ని అడ్డుకున్న బాలల పరిరక్షణ విభాగం

భువనగిరి(మోటకొండూరు) మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని తేరాల గ్రామములో ఉదయం 8 గంటల సమయంలో బాల్య వివాహం జరుగుతందన్న విషయంను చైల్డ్ హెల్ప్ లైన్(1098)కి సమాచారం రావడంతో వెంటనే అలర్ట్ అయిన బాలల పరిరక్షణ విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం,పోలీస్ సిబ్బంది తో సంఘటన స్దలంనుకు చేరుకుని జరుగుతున్న బాల్య వివాహన్ని అడ్డుకున్నారు. ఇదే బాల్య వివాహం గత ఏప్రెల్ నెలలో జనగామ జిల్లాలోని బచ్చన్నపేట లో జరపతలపెట్టగా అక్కడ కూడ నిలుపుదల చేసినట్టు,తిరిగి ఇక్కడ మరల మేనమామ గ్రామములో ఎవరికి తెలియని విధంగా మరల బాల్య వివాహం చేయుచుండగా సమాచారం మేరకు తిరిగి అడ్డుకోవడం జరిగినది. వెంటనే బాలికకు తాత్యాలికంగా సఖి సెంటర్‌లో రక్షణ కల్పించడం జరిగినదని జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ బండారు జయశ్రీ తెల్పారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఎవరైన బాల్య వివాహలు చేస్తున్నట్లైతే ,బ్యావివాహల నిరోధక చట్టం 2006 ప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు తెల్పారు. చిన్నతనంలో బాలికలకు పెండ్లీలు చేయడంతో వారు చదువుకు దూరం అవుతున్నారని, ఇట్టిక దురాచారాన్ని ఆరికట్టి ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని తెల్పారు. ఈ కార్యక్రమములో జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు మల్లేష్, ఇస్తారి, రుద్రమదేవి,శివరాజ్,జిల్లా బాలల పరిరిక్షణ అధికారి సులుగుజ్జ సైదులు, చైల్డ్ లైన్ కో అర్డినేటర్ మాటూరి దశరథ,బాలాంజలి,స్వప్న శ్రీకాంత్, హరిబాబు, నరసయ్య తదితరులు పాల్గోన్నారు.



# ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల సాకారం కావాలి : సినీ ప్రముకులు

## మైరాన్ హోమ్స్ టివిసి ని ప్రారంభించిన అశ్వని దత్ , మరళి మోహన్, కె.ఎస్ రామారావులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ కు సమీపంలో అందమైన ప్రకృఎతి మధ్య సేద తీరుతూ ఆహ్లాదం పొందటానికి చేవెళ్ల సమీపంలో మరో మణిహారం లాంటి ప్రాజెక్ట్ 150 ఎకరాల్లో వస్తోందని, ఇది ఎంతో అభినందనీయమని సినీ ప్రముకులు అన్నారు. మాధాపూర్ లోని హోటల్ ఆవాస లో ఆదివారం జరిగిన మైరాన్ హోమ్స్ టివిసి క్యాంపైన్ ను నిర్మాత అశ్వని దత్ , సినీ నిర్మాత నటుడు, మురళీ మోహన్ , చిత్ర నిర్మాత కె.ఎస్. రామారావు లు కలిసి, ఆ సంస్థ సియండి డాక్టర్ యం. యువరాజు సమక్షంలో ఆవిష్కరించారు. హైదరాబాద్ విశ్వనగరంతో పాటు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో శరవేగంగా అభివృఎద్ది చెందుతోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశ్వని దత్, మురళీ మోహన్, కె.ఎస్.రామారావు లు మాట్లాడుతూ ఇలాంటి నగరంలో ప్రతి మధ్య, సంపన్న తరగతుల వారు సొంత ఇల్లు , ప్లాట్ తీసుకోవాలనే కలను మైరాన్ హోమ్స్ నెరవేర్చడం అభినందనయమన్నారు. సంస్థ సియండి డాక్టర్ యం. యువరాజు మాట్లాడుతూ సుదీర్ఘ అనుభవం, విశ్వసనీయత , పారదర్శకత తో 20 ఏళ్లుగా ఈ రంగంలో కొనసాగుతున్న తాము తెలుగు రాష్ట్రాలలో 17 కి పైగా వెంచర్లను దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. తెలుగు రాష్ట్రాల తో పాటు విదేశాలలో ఉన్న ఎంతో మంది వినియోగదారులకు తమ వెంచర్లనందించి వారి అభిమానాన్ని చూరగొన్నామన్నారు. ప్రతి ఒక్కరి సొంతిల్లు కలను నిజం చేస్తూ, ఇప్పుడు మరో అడుగు ముందుకు వేస్తూ త్వరలో మరో మూడు ప్రాజెక్ట్ లను మీ ముందుకు తీసుకువస్తున్నామని ఆయన అన్నారు.

# సిట్రియోన్ బసాల్ట్‌తో చక్కని డ్రైవింగ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : సిట్రియోన్ బసాల్ట్ ను ప్రవేశపెట్టి సిట్రియోన్ ఇండియా బసాల్ట్ ప్రకటిస్తూ భారత దేశంలో మొదటి ముఖ్య విభాగ ఎస్ యువి కూప్ నీ చక్కగా మెర్జ్ చేసి ఎస్ యు వి కి మెరుగైన,చక్కని రిఫెయిన్మెంట్ నీ, కూప్ నీ అందిస్తుందని ప్రకటించింది.సిట్రియోన్ బసాల్ట్ అద్భుతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విలాసవంతమైన, ఏరో డైనమిక్ సిల్హౌట్ నీ అందిస్తుంది.సిట్రియోన్ ఆధునీకరణ, సౌకర్యానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఇది 100 యేళ్ళ వారసత్వాన్ని హాల్ మార్క్ గా కలిగిఉంది. బసాల్ట్ కొత్త తరహా ఆటోమోటివ్ అనుభవాన్ని అందిస్తుంది. మెరుగైన ఫ్యూచర్స్ మీద ధృఎష్టి పెడుతూ చక్కని డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. బసాల్ట్ డెలివరీలు సెప్టెంబర్ నుండి మొదలవుతాయి.దేశంలో ఉన్న 85 లామైసన్ సిట్రియోన్ ఫైటి గల షోరూమ్ లలో అందుబాటులో ఉంటాయి. వీటి ధర రూ. 7,99,000 నుంచి 13,62,000 వరకు ఉంటుంది.

# సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల్లో రెవెన్యూ ల్యాండ్ రికార్డ్స్‌లో పనిచేస్తున్న డిప్యూటీ ఐఒఎస్-సర్వేయర్లు,డిప్యూటీ సర్వేయర్ల బదిలీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని సంగారెడ్డి,వికారాబాద్ జిల్లాల్లోని జిల్లా కలెక్టరేట్‌లో,యు.ఎల్.సి.లో, వివిధ మండలాలు,ఆర్డీవో కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే,సర్వేయర్లు,డిప్యూటీ సర్వేయర్లను, రాష్ట్ర సర్వే-సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ బదిలీ చేస్తూ తగిన ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లా డి.ఎం.యు. (ఆర్డీవో కార్యాలయం)లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఐ.ఓ.ఎస్. సిహెచ్. బాలరాజును,మేడ్చల్-మల్కాజిగిరి యు.ఎల్.సి. కార్యాలయం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. సంగారెడ్డి అసిస్టెంట్ డైరె క్టర్ కార్యాలయం ఎస్. అండ్ ఎల్.ఆర్‌ఎస్ విభాగంలో డిప్యూటీ ఐ.ఓ.ఎస్.గా పనిచేస్తున్న ఏ. శివకుమార్‌ను,హైదరాబాద్ సిటీ అండ్ డిస్ట్రిక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఏక్విజేషన్)విభాగానికి బదిలీ చేశారు. సంగారెడ్డి జిల్లా పటన్‌చెరువు మండల కార్యాలయంలో డిప్యూటీ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న సి. శ్రీనివాస్‌ను,రంగారెడ్డి డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ చేశారు. సంగారెడ్డి డి.ఎం.యు. కార్యాలయంలో డిప్యూటీ సర్వేయర్‌గా పనిచేస్తున్న బి. సాయి కిరణ్‌ను,వికారాబాద్ డి.ఎం.యు.కు బదిలీ అయ్యారు. సంగారెడ్డి డి.ఎం.యు.లో పనిచేస్తున్న వై. సాయిబాబాను,రంగారెడ్డి డి.ఎం.యు.కు బదిలీ చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.ఆనంద్‌కుమార్‌ను, హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలోని సర్వే ట్రావెర్స్ పార్టీకి బదిలీ అయ్యారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట్ మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.వేంకటేశ్వర్‌ను,రంగారెడ్డి డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ చేశారు.సంగారెడ్డి జిల్లా కంథి మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. పునర్వసును, మేడ్చల్-మల్కాజిగిరి



డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా పూడూర్ మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ. సుధాకర్‌ను,హైదరాబాద్ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న టి. మహేందర్‌ను,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న ఎస్. రమేష్‌ను,సంగారెడ్డి డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న జి. భగవతిని,హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో సర్వే ట్రావర్స్ పార్టీ విభాగానికి బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట్ మండల కార్యాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. ఉమామహేశ్వర్‌ను,హైదరాబాద్ డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ అయ్యారు. వికారాబాద్ జిల్లా పరిగి మండల కార్యాలయంలో డిప్యూటీ సర్వేయర్‌గా పనిచేస్తున్న వి. హరికృష్ణను,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఎం.యు.కు బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండల కార్యాలయంలో డిప్యూటీ సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ. మురళిధర్‌ను,సంగారెడ్డి డి.ఎం.యు. కార్యాలయానికి బదిలీ చేశారు. వికారాబాద్ డి.ఎం.యు. కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న పి. అనితను,మేడ్చల్-మల్కాజిగిరి డి.ఎం.యు. కార్యాలయానికి కమీషనర్ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ బదిలీ చేశారు. ఇప్పటికే బదిలీ అయిన సర్వేయర్లు తమకు బదిలీ చేసిన కార్యాలయాల్లో రిపోర్టుచేసి, విధుల్లో చేరి విధులు చేపడుతున్నారు.

# బహుజన ఆత్మగౌరవానికి.. ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గాజులరామారం చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార వీరుడిగా, మొగలాయిల నుండి తెలంగాణ ప్రజలను కాపాడిన గొప్ప వీరుడిగా సర్వాయి పాపన్న అని మాజీ ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, నాయకులు బుచ్చిరెడ్డి, మోతె శ్రీనివాస్ యాదవ్, మధు, రవి గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు దేవదాయ శాఖ మంత్రినీ ఆహ్వానించిన పాలకమండలి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో దాతల సహకారముతో చేపడుతున్న వివిధ అభివృఎద్ది పనుల ప్రారంభోత్సవము 19 సోమవారాము రోజున ఉ.10.30 ని.లకు జరువుటకు నిర్ణయించారు.ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమమునకు హాజరు కావలసినదిగా దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ని సచివాలయములోని వారి కార్యాలయములో ఆలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ధర్మకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం పలికారు.ఇట్టి కార్యక్రమములో ఆలయ ధర్మకర్తలు మేక సురేందర్ రెడ్డి, చాతిరి మధుసూదన్ సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, బిల్లకంటి కిరణ్ కుమార్, మేకల యాదగిరి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, సాంబరాజు శైలజ ఆలయ



వేద పండితులు ఆర్ చంద్రకాంత్ శర్మ, సి.హెచ్. ముత్యాల శర్మ, అర్చకుడు ప్రవణ్ కుమార్ శర్మలు పాల్గొన్నారు.

# 32 మంది పేద విద్యార్థులకు రూ.6 లక్షల ఉపకార వేతనాల పంపిణీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట శాఖ ఆధ్వర్యంలో 32 మంది నిరుపేద బ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులకు రూ. 6 లక్షల ఉపకార వేతనాలను ఆదివారం పంపిణీ చేసారు. హైదర్నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులో సంఘ కార్యాలయంలో పలువురు దాతల తోడ్పాటుతో ఈ ఉపకార వేతనాలను అందించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లపల్లి కరుణాకర్ మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో విశేష సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చదువులో ప్రతిభను కనబరుస్తున్న నిరుపేద బ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల ఫీజులు, పై చదువుల నిమిత్తం దాతల సాయంతో ఉపకార వేతనాలను అందించినట్లు , సద్వినియోగం చేసుకుని ఉత్తమ దశకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చుండూరు విజయసారధి, సుధాకర్, పారానంది శంకర్, భువనేశ్వరి, రమణి, లక్ష్మీనారాయణ, రాజయ్య, రామారావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఘనంగా నివాళులు అర్పించిన డివైఎఫ్ఐ



బాలానగర్ ; మేజర్ న్యూస్ : పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు, కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం కృఎషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నగేష్ సతీష్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) నాయకులు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు నగేష్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఔరంగజేబు, మొగలాయ్ లను ఎదిరించి వారితో యుద్ధం గెలిచి గొల్కొండ కోట ఖిల్లాపై బహుజన జెండా ఎగురవేసిన గొప్ప విప్లవ యోధుడని కొనియాడారు. నేటి బహుజన సమాజం ప్రజాస్వామ్య యుద్ధం చేసి మళ్ళీ రాజ్యాధికారం సాధించడమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఇచ్చే నిజమైన నివాళని, నేటి యువత పాపన్నను కుల, మతాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకోలని అన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అభిలాష్, రవి కాంత్, నాగ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై 21న దేశ వ్యాప్త బంద్ : వడ్లమూరి




హైదరాబాద్/ మేజర్ న్యూస్ : ఎస్సీ. ఎస్టీ ల పైన సుప్రీం కోర్ట్ తీర్పు ను ఉపసహరించికోవాలని ఆగష్టు 21 న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పిలుపు నివ్వడం జరిగింది. మేరకు ఆదివారం హైదరాబాద్ పరివర్తన లా ఛాంబర్స్ లో జరిగిన వివిధ దళిత పార్టీ లు. ఎస్సీ కుల ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆవిర్భవించిన! ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పోరాట కార్యాచరణ ను రూపొందించడం జరిగిందని చైర్మన్.దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ని చ్చారు.దళిత జాతి రాజ్యాధికారం ను సాధించకుండా.. అణిచివేయాలని మనువాద పాలక పార్టీ లు సామాజిక కుట్రలు చేశాయన్నారు. ఇందులో భాగంగా వర్గీకరణ అంశం అని తెలిపారు. రాజ్యాంగం ను. రిజర్వేషన్ లను రద్దు చేయడానికి సుప్రీం కోర్ట్ తీర్పు ద్వారా పాలక మనువాద ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. వర్గీకరణ కు వ్యతిరేకంగా ఈ నెల 21 న దేశంలో %ణతీ%. అంబేద్కర్ విగ్రహాల వద్ద పోరాట ర్యాలీ లు నిర్వహించాలని తెలిపారు. వర్గీకరణ అంతం.. దళితుల పంతం.. అనే నినాదం తో పెద్ద ఎత్తున పోరాటం చేయాలన్నారు. వర్గీకరణ కు అనుకూలంగా ఉన్న అన్నీ దోపిడీ కుల పార్టీ ల భరతం పట్టాలని కేంద్రం. రాష్ట్ర సర్కార్ లను మెడలు వంచడానికి సిద్ధం కావలిసిన సమయం ఆసన్నమైనదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ. ఎస్టీ. వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి . మాలమహానాడు జాతీయ అధ్యక్షులు %ణ=%. వీ. ఎల్. రాజు.తదితరులు పాల్గొని తమ గోడు వెళ్ళబోసుకున్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమం మూసాపేటలోని జనతా నగర్ లో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం మూసాపేట్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ వ్యవస్థాపకులు రాచమల్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్యమైన కుటుంబంలో జన్మించిన పాపన్న మొగల్ చక్రవర్తులను గడగడలాడించిన చరిత్ర పాపన్నది అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు పాపన్న అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంకు బండి పై ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, మాజీ కార్పొరేటర్ బాబురావు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఏ బ్లాక్ బి బ్లాక్ అద్యక్షులు పి నాగిరెడ్డి, తూము వేణు, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, గూడెపు నాగరాజు, సుభాష్ గౌడ్, ఛున్ను పాషా, కర్క నాగరాజు, సునీల్ యాదవ్, ఆసిఫ్ ఖాన్, స్వరూప, కేబుల్ శీను, మల్లేష్ యాదవ్, కొత్తపల్లి రవి గౌడ్, గణేష్ గౌడ్ మూసాపేట్ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్ గార్లతో కలిసి మియపూర్ లోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## బంగారు భవిష్యత్తుకు నమ్మకమైన పెట్టుబడి బంగారం : ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : సుచిత్రలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జువెలర్స్ ను ఆదివారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ బంగారు భవిష్యత్తుకు నమ్మకమైన పెట్టుబడి బంగారమని, జువెలరీ రంగంలో అతి తక్కువ కాలంలో విశేష ఆదరణ పొందిన లలిత జ్యువెలర్స్ నేడు 56వ శాఖను ఏర్పాటు చేసినందుకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వ్యాపారం మరింత అభివృద్ధి చెంది దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, అనిల్ పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్ నగర్ లో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిహెచ్ఎంసి అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ఆయన తెలిపారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. రోడ్డును లెవెల్ చేసి వర్షపు నీరు నిలవకుండా ముందస్తు ప్రణాలికతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్లు మహదేవ్, కాలనీ వాసులు కుమార స్వామి, మహేష్, సురేష్, కృష్ణం రాజు, శివ రాం ప్రసాద్, వెంకటేశ్వర్లు, దుర్గా ప్రసాద్, సాంభశివరావు, నరేష్, రాఘవేంద్ర రావు, రాజు, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

### కూకట్‌పల్లి సీపీఐ మండల కార్యదర్శి జి కృష్ణ



బాలానగర్, మేజర్ న్యూస్ :కోల్ కతా లోని అర్జీ కార్ హాస్పటల్ లో మహిళా జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన పై కూకట్ పల్లి మండల పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ నుండి శ్రీశ్రీ నగర్ సిపిఐ కార్యాలయం వరకు సంఘటనను ఖండిస్తూ ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సిపిఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ కోల్ కతా లోని అర్జీ కార్ హాస్పటల్ లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన యావత్ దేశాన్నే దిగ్భ్రాంతుకి గురిచేసిందన్నారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయిని గుర్తుచేశారు. ఈ ఘటనపై జ్యూడిషియల్ విచారణ జరిపి నిందితునికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైద్యుల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.మనోచారి, సిహెచ్.బాలయ్య, ఉమారాణి, చంద్రమ్మ, జి. రాములు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటా : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విధంగా పలు శుభాకార్యలకు రావలిసిందిగా ఆహ్వానించారు.

### ఘనంగా ప్రగతి నగర్ బీజేపీ అధ్యక్షులు నరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ బీజేపీ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో ఆదివారం నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు, కార్యాకర్తలు కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బాచుపల్లి బీజేపీ అధ్యక్షులు ప్రసాద్ రాజు, ప్రగతి నగర్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు సిహెచ్ సంతోష్ గౌడ్, అశోక్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి రవియాదవ్ ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, యువమోర్చ అధ్యక్షులు అనిరుద్ర, సోషల్ మీడియా కన్వీనర్ సాయి కిషోర్, సీనియర్ నాయకులు కుమారగౌడ్, ఉదయ్, యువమోర్చ నాయకులు అర్జున్, భూపాల్ రెడ్డి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### శ్రావణమాసం బోనాలు వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగ సందర్భంగా బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో కార్పొరేటర్ సుజాత ఆధ్వర్యంలో అలాగే ఇందిరన్న కాలనీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో ఆప్షన్ సయ్యద్ సలీం ఆధ్వర్యంలో నిర్వహించే బోనాల పండుగలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారి దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిరావహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయ వల్ల ప్రజలంతా సురక్షితంగా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరెడ్డి , స్థానిక నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, వివిధ కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లిలో ఘనంగా బోనాల పండుగ

### అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లిలో బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రాజీవ్ గాంధీ నగర్ 15,16వ, 20వ డివిజన్లలో పరిధిలో ముత్యాలమ్మ దేవాలయం, నల్ల పోచమ్మ ఆలయం, బాచుపల్లి ఎస్సి కాలనీ పోచమ్మ గుడి, ఇంద్ర నగర్ పోచమ్మ ఆలయంలో బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, గాజుల సుజాత, బాలాజీ నాయక్, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్ లతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు, దీవెనలు ప్రజలపై ఎల్లపుడూ ఉండాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్,బాచు పల్లి, ఇంద్ర నగర్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## భాజపా నాయకులు అనంతుల మహేష్ గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి సందర్భంగా కురుమేడు గేట్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు అనంతుల మహేష్ గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు, గౌడ సంఘ సోదరులు, నాయకులు పాల్గొన్నారు.

**గుండాల :** గుండాల మండల కేంద్రంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు







యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం దేవతల బండ వద్ద ఉన్న కాటమయ్య గుడి దగ్గర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బలవంతుల పాలనలో బాధితులు ఎప్పుడు పీడితులే, అగ్రవర్ణాలది అధికారమైతే నియంతమే బహుజనులకు బహుమతి అందుకే క్షత్రియుడు కత్తి పట్టాలన్న సూత్రాన్ని యోధుడు మార్చాడు. సబ్బండవర్ణాల బలంతో రాజ్యాధికారం సంపాదించాడు. సామాజిక న్యాయాన్ని ప్రపంచానికి అందించాడు. అతను మరెవరో కాదు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వీరత్వంలో శివాజికి ఏమాత్రం తీసిపోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీయ అని తీన్మార్ మల్లన్న అన్నారు. సబ్బండ వర్గాలకు రాజీయ సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికి నిలిచి ఉంటుందని చెప్పారు. పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావాలి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం కావాలి. పాపన్న జీవితము యువతకు స్ఫూర్తిదాయకంగా సర్దార్ పాపన్న జయంతి వేడుకలలో పాల్గొని వక్తలు మాట్లాడారు. బహుజన విప్లవ వీరుడు సార్ధర్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలను ఆదివారం గుండాల మండల కేంద్రంలో పాపన్న విగ్రహా ఆవిష్కరణలో పాల్గొని పాపన్నకు జయంతి ఉత్సవాలు జరిపించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. వారి కృషిని పట్టుదలను వారు ప్రోత్సహించిన చారిత్రక పాత్రను ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన తరుణమిదన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు సూదగాని రామచంద్రయ్య గౌడ్, ఉపాధ్యాక్షులు పొలిశెట్టి వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి దత్తూరి మల్లయ్య గౌడ్, కార్యదర్శి బత్తిని మహేష్ గౌడ్, కోదారి శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం బోలగాని జయరాములు గౌడ్, గడ్డమీది పాండరి గౌడ్, నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, గిరకత్తుల శ్రీనివాస్‌గౌడ్, గూడ రాజబోష్ గౌడ్, వివిధ గౌడ కులస్తులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్, సొసైటి సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తనకునకన కొద్దిపాటి సైన్యంతో, ఆయుద సంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 32 కోటలను జయించిన ధీరుడు అని కొనియాడినారు మండల గౌడ్ కమీటి కార్యనిర్వహక అధ్యక్షులు తండ సత్తయ్య గౌడ్. ఈ సందర్భంగా మోత్కూర్ పట్టణంలోని పాపన్న విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించినారు. అనంతరం మాటలాడుతు పాపన్న ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో బుజిలాపురం, దాచారం, కొండగడప గ్రామాలకు చెందిన గౌడ సోసైటి అధ్యక్షులు బీసు సత్యంగౌడ్, మెరుగు యాదగిరి,సుధగాని రాములు,రాజయ్య,యాదగిరి పాల్గోన్నారు.

# స్వర్ణగిరిలో 33కోట్ల దేవతలు కొలువుతీరిన గోపృష్ట దర్శనం



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఓం నమో వేంకటేశాయ కలియుగ బ్రహ్మాండ నాయకుడు చతుర్దశ భువనాధీశుడు అయినటు వంటి స్వర్ణగిరిశ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలం 5 గంటలకు స్వామి వారికి అర్చక స్వాములు సుప్రభాత సేవ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్ని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వరనగర్ ఎస్.వి.ఆర్ గార్డెన్‌లో మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చింతకుంట్ల విజయ్ ముదిరాజ్ కుమార్తె లోకేశ్వరి - ప్రేమ్ కుమార్ వివాహానికి పలువు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, అంగిరేకుల గోవర్ధన్, మాస భాస్కర్, పూరే లక్ష్మణ్, మద్దెల కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల నాయకులు జోగయ్య, బి.నిరంజన్ గౌడ్, జిట్టా జగన్ ఎం. దుర్గయ్య, పడకండి కృష్ణ, ముదిరాజ్ మహాసభ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బుడిగ వెంకటయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు జింకల లింగయ్య ముదిరాజ్, చనమోని రాములు ముదిరాజ్, చింతపల్లి మండల తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పూల యాదయ్య ముదిరాజ్, చింతకుట్ల సత్యం ముదిరాజ్, చింతపల్లి మండల కార్యదర్శి తమ్మడగోని శంకర్ ముదిరాజ్, ఎడ్ల రాములు ముదిరాజ్, చెనగోని అంజి ముదిరాజ్, జాజాల వెంకటయ్య ముదిరాజ్, రెడ్డగొని పెద్దయ్య ముదిరాజ్, విజయ్ బంధువులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# వధూవరులకు ప్రముఖుల ఆశీర్వాదం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ నేత గొట్టిపర్తి శ్రీనివాస్ గౌడ్ కుమారుడు రఘు - సాయిప్రియ వివాహ వేడుక ఆదివారం అవుషాపూర్ పీపీఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, బూడిద బిక్షమయ్య గౌడ్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు హాజరై ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

## పాలడుగు ప్రభావతి




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రపంచం నివ్వరపోయేలా ప్రాణాలు పోసి కాపాడే యువ డాక్టర్ పైన అత్యంత దుర్మార్గంగా సామూహిక అత్యాచారం జరిపి హత్య చేయడాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి తీవ్రంగా ఖండించారు. ఆదివారం రోజున ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని, ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించి 30 రోజులలో నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముఖ్యమంత్రి అక్కడ జరుగుతున్న పరిణామాలను కంట్రోల్ చేయడంలో విఫలం చెందారని అన్నారు. డాక్టర్లు ప్రశాంతంగా నిరసన తెలియజేస్తున్న వారిపై మూకుమ్మడి దాడి చేసి చంపడానికి ప్రయత్నించి టెంటు పగలగొట్టి ఫ్యాన్ లు విరిచి భయబ్రాంతులకు గురిచేస్తున్న పోలీసులు ఏం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. మమతా బెనర్జీ వెంటనే రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరారు. డ్రగ్స్ మాఫియా ముఠాలను అరికట్టడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వాటిని అణిచివేసి నిర్మూలించే దాంట్లో విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ఫోర్సును ఉపయోగించి అలాంటి మూటలను అరికట్టాలని తెలిపారు. ఒక నిర్భయ ఒక అత్రాస్ ఒక మౌనిత ఇలాంటి ఘటనలు ఇంకా ఎన్ని చూడాలన్నారు. 77 ఏళ్ల స్వాతంత్రం ఒకపక్క జరుగుతున్న మహిళలు అత్యంత ధరుణంగా చంపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జట్టా సరోజ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతమారుణ పాదూరి గోవర్ధన్, లీగల్ సెల్ కన్వీనర్ మేకల వర్ణ బొల్లేపల్లి మంజుల జిల్లా కమిటీ సభ్యురాలు ఉమారాణి పుష్ప పాల్గొన్నారు.

**కోదాడ :** కలకత్తాలో వైద్యురాలి పై హత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, అలాంటి సంఘటనలు పురావతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కోదాడ పట్టణంలో కోదాడ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

